విశ్వవిహార



ప్రచురణకర్త :

పల్లంవర్తి వెంకట్రామయ్య.

[illegible] ప్రెస్, [illegible]

లక్ష్మి

౧

కుటుంబం బీదదైతేనేం ? గుణం మంచిది కావాలి గాని. తల్లిదండ్రులు అమితంగా ప్రేమిస్తారు నాగిరెడ్డిని, ఒకే బిడ్డ కావటంవల్ల. నాగిరెడ్డికూడా కొద్దో గొప్పో చదువుకున్నాడు. మంచి గుణాలు కలవాడు. దేశసేవాభిలాషి. ఆ అగ్రహారంలో ఎవరికే కష్టం వచ్చినా తను ఆదుకుంటాడు. కష్టపడే వారికి అండగా నిలుస్తాడు. చురుకుతనం గలవాడు. అగ్రహారంలో అందరి అనుగ్రహానికీ పాత్రుడు. ఆ కుటుంబం పొలాల్ని మక్తాకు తీసుకొని సేద్యం చేసుకుంటూ దినాల్ని వెళ్ళబోస్తోంది. నాగిరెడ్డికి ఇరవై అయిదేండ్లు ఇచ్చినా ఇంకా పెళ్ళి కాలేదు. కాని చెన్నపరెడ్డి కూతురు లక్ష్మిని యిచ్చి పెండ్లి చేయటానికి నిశ్చయమైంది.

౨

నాగిరెడ్డీ, లక్ష్మి అనుకూల దాంపత్యంతో ఆరుసంవత్సరాలు గడిపారు. లక్ష్మి అందగత్తె. ఆమె అందం వర్ణించటం ఇక్కడ అనవసరం. అయినా ఒక్కమాటతో చెప్పాలంటే ఆమె అందగత్తెఅని తలంచేవారికి తీసిపోని చక్కనిచుక్క.

ఆగష్టునెల ప్రవేశించింది. నేల అంతా చిత్తడిగాఉంది. నానుడు వానలు కురుస్తున్నాయి. పొలాలు దున్నటం, నాట్లు వేయటం మొదలైన పనులు చురుగ్గా సాగుతున్నాయి. అగ్రహారం రైతులకి తీరికలేని రోజులవి. హఠాత్తుగా అగ్రహా

రంలో కలరా పుట్టింది. రోజుకు రెండు మూడు శవాలు అగ్ర హారం వీధులలోనుండి పోతున్నాయి. అగ్రహారంలో వైద్యు డెవరూ లేకపోవటంవల్లా, నాగిరెడ్డికి హోమియోపతీ వైద్యం తెలిసివుండటంవల్లా అంతా మందులకోసం రెడ్డిఇంటికే వస్తు న్నారు. రెడ్డికూడా ఎవరిమీదా విసుగుకోనక ఉచితంగా మందు లివ్వటమేకాక, కలరా నిరోధాన్ని గురించి ప్రబో ధిస్తున్నాడు.

3

వెంకి మాలది. 80 ఏళ్ళ ముసలితొక్కు, ఏకాకి, కలరా వల్ల బాధపడుతోంది. మాలపల్లిలోని వాళ్ళెవ్వరూ అంటు వ్యాధిఅనే భయంవల్ల దానిదగ్గరకు పోవటంలేదు. నాగిరెడ్డి మాలపల్లెలో కలరా నిరోధ ప్రచారంచేస్తూ ఈ సంగతివిని వెంకిమీద జాలితలచి వెంకిఇంటికి వచ్చాడు. స్పృహ లేకుండా పడిఉన్న వెంకికి నానా చాకిరీ చేసి మందులిచ్చాడు. మరు నాడు వెంకిజబ్బు చాలామట్టుకు తిరుగుముఖం పడింది.

వెంకి అన్నది ! "బాబూ, నీవు నారాయణుడవు కాని నాగిరెడ్డివి కావు ! మా బాబూ నీ కెందు కీమాలముండ మీద జాలి ? "

కాని ఎప్పుడు వెంకి ఆరోగ్యవతి అయిందో అప్పుడే నాగి రెడ్డికికూడా ఆవ్యాధి అంటుకుంది. నాగిరెడ్డి ఇంటికివచ్చాడు. కాని అది అంటువ్యాధికథ. అందులో ఆ రోగం కలవారి వద్ద గంటలకొలదీ ఉండటంవల్ల ఆ రోగంతోనే నాగిరెడ్డి "మంచికి మంచిలేని" ఈ పాపప్రపంచం వదిలేశాడు. లక్ష్మి అనాధ అయింది.

ఆమె యవ్వనమంతా అడవికాసిన వెన్నెల అయింది.

చిలకా గోలింకల్లాంటివారి దాంపత్యం విచ్ఛేదమైంది. మూడు సంవత్సరాలు గడిచాయి.

ఒంటరిగత్తె, నిస్సహాయురాలు, అని కనిపెట్టి ఆమె పొలాన్ని మక్తాకి తీసుకున్నగెతులు ఆమె రెండెకరాల పొలానికి ఒకపుట్టి గింజలయినా ఇవ్వ నిరాకరిచ్చారు. అవి ఆమెకు చాలకపోవటంవల్ల ఆమె గడ్డికోసుకొని సంతలో అమ్ముకుంటూ అందువల్ల వచ్చేడబ్బుతో జీవసం గడపటం మొదలెట్టింది.

౨

ఒకరోజు ఉదయమే లేచి గడ్డికిపోయి సాయంత్రందాకా గడ్డికోస్తూనే ఉంది లక్ష్మి! బాగాచీకటి పడుతూండగా వెనకనుంచి ఈపాట వినిపించింది.

"కాళిందీ కిణకిణ ఛణకు ఛణకని
నన్ను చూసీ నవ్వబోకోయీ!" హరి ఓబు లేశా!
గిద్దెలగిరీ కొండల నడుమా
వంగి గడ్డికోశేదానా! నన్ను చూసీ నవ్వబోకే!"

అసంపూర్తిగాను, అసందర్భంగానూఉన్న ఈజాతీయగీతంవిని లక్ష్మి వెనక్కి తిరిగిచూసింది. అక్కడవుంది అగ్రహారం కరణం రంగారావుగారు.

సాయంత్రంవేళ అది. సూర్యుడు పడమటి కొండలవెనకాల నక్కుతున్నాడు. ఆకాశమంతా ఎర్రరంగు పూసినట్లుంది. పక్షులు అరుస్తూ గూళ్ళకు చేరుకుంటున్నాయి.

నిశ్శబ్దంగా దొడ్లోకిపోయి దొడ్డిగుమ్మం దగ్గర నిలబడింది. ఎప్పుడైతే రంగారావు చేతులు కడుగుకోవటానికి వచ్చాడో, అప్పుడామె కొడవలితో అతని కంఠము మీద పొడిచి "చావుపశువా ! అని వెళ్ళిపోయింది.

మరునాడు ఉదయం:—

కాలవలో . ఒకశవంతేలింది, కరణంగారింటి ముందొక శవం కనపడ్డది.

ఒకటి లక్ష్మిది.

ఇంకొకటి రంగారావుది.

పిల్లలమర్రి వెంకట్రామయ్య.

మేరీ

మేరీ కాపు కన్య. ఆమె అందచందాలు, ఆమె హొయలూ వర్ణించటానికి శక్యంకాదు. 'డే' నది బ్రిటన్ పశ్చిమభాగాన హోరుమంటూ ప్రవహిస్తున్నది. ఆనదీతరంగ విజృంభగర్జనలు అమరలోకాన్నికూడా దూసుకుపోతాయి. డేనదీ కట్ట మీద ఈకాపు కుటుంబం నివసిస్తున్నది. ఆ 'డే' లోనే మధ్యఒకద్వీప మున్నది. అక్కడ వీరిపశువులు మేతమేస్తుంటాయి. కెరటాలు తీవ్రంగా లేనప్పుడు అక్కడకి నడిచిపోవచ్చును సులువుగా.

ఆ రోజు తల్లి పశువుల్నితోలుకుని రమ్మని పంపింది మేరీని ద్వీపానికి. చలాకీగా ఆడుకుంటూ పాడుకుంటూ ఆ పడుచుపిల్ల, నదీ మధ్యనుంచి, వాయుదేవుని స్వాగతాన్నందుకుంటూ అమాయకంగా, ఉల్లాసంగా నడుస్తోంది

ద్వీపం వేపు.. తన ముందు ప్రమాదం సంగతి సుతలాయితూ తెలియకుండా !

పాపం దైవ మామెకు ప్రతికూలుడయ్యాడు. పడమటి తుపాన్ గాలిని ఆ అబల ఎదుర్కో లేకపోయింది. ఆ సుందర మూర్తి ఆ ఆంగ్ల స్త్రీ నదిలో అలా కొట్టుకుపోయింది. పశువులు దీనంగా ఆమె వేపే చూస్తున్నాయి. కన్నీళ్ళు విడిచాయి అంబాఅని అరిచాయి, పాపం వాని స్నేహితురాలు లేకపోవటమే కారణం కాబోలు !

ఆ రోజు సాయింత్రం ఒక జాలరి చేపలు పట్టే నిమిత్తం డేనదికి వచ్చి వలపన్ని చిన్న కట్టముక్కకు వల కట్టేసి చక్కాపోయాడు. ఆరోజు రాత్రి పాపం మేరీతల్లిదండ్రులు కుమార్తె విషయంచాలాఆందోళనపడి అమెఅక్కడేఉండిపోయిందేమో నని సర్దుకున్నారు అకాళరాత్రిలో కదలలేక. జాలరివచ్చేడు మరునాడు ఉదయం. దూరంగా ఉండే చేపలు పడ్డాయని భ్రమించాడు కాని వచ్చిచూస్తే అది మేరీ బంగారు వేణి ! బోటు వేసుకొని ఆమె నీవలకు వచ్చి చర్చిలో సమాధి చేసి, నాలుగు దుఃఖాశ్రువులు విడిచా డాయువకుడు.

తుపాన్ రాత్రులలో అక్కడివారి కిప్పుడు కూడా ఆమె పశువుల్ని పిలుస్తున్నట్లు వినబడుతుంది.

అనువాదకుడు:...మతుకుమల్లి మోహనరావు.

టామీ

ఇల్లంతా బావురు మంటోంది. దిగులుగా, వీధి అరుగు చివర కూర్చుని వచ్చీపోయే వారిని చూడటంతో గడచిపోతున్నాయి ఈ నాల్గురోజులూ.

తనను ఆదరించే, తన స్నేహితుడు చచ్చిపోతే ఎవరికి చీమకుట్టినంతైన బాధ లేదే? నా ప్రియజానీ! ఎంత నిర్భాగ్యుడవు. చివరకి ని చావు నిన్ను ప్రేమించే సత్యవతికైనా దుఃఖం కలిగించలేక పోయిందే ?

ఎంత కఠినాత్ముడవు ? నేను రానిదే షికారుకైనా వెళ్లని వాడవు శాశ్వతంగా ఈ లోకంవిడిచి వెళ్ళావే ?

జానీ...జానీ !

మళ్ళీ ఈరోజు నివు బ్రతికివస్తే-నీకేమి శిక్ష విధిస్తానో తెలుసా-నాదగ్గర్నుండి నిన్ను కదలనీయను.

కాని

జానీ ! చచ్చిపోయిన వాళ్ళు తిరిగి వస్తారా ?

రారు......ఎన్నేరారు......ఊరికే మనస్సుకు సంతోషం కోసం అల్లా అనుకుంటున్నానే గానీ.

ఆమొదటి రోజు ;

ఎంత మధురమైన రోజది. మొదటి సారి మనయజమాని నిన్ను కొని ఇక్కడికి తెచ్చినప్పుడు నీవు తోక ఆడిస్తూ నాదగ్గరకు వచ్చి నా మూతి వాసన చూస్తూనిలబడ్డావ్,

అప్పటి నుంచీ ఎందుకో నీపై గౌరవ అభిమానాలు ఏర్పడ్డాయి నాకు, జానీ !

ఈ పాడు జబ్బు నీ కెందుకు రావాలి. ఈ జబ్బు నీకు వచ్చిననాటి నుంచి నా అంతరంగంలో, మనస్సులో అపరిమితమైన భయం ఏర్పడింది ? నాకీ ప కలుగుతుందని ఎవరో చెప్పుతున్నట్లుంది ? ఇంతలో ఇట్లా అయింది నీ అంతిమదశ నేను కళ్ళారా చూడాల్సి వచ్చింది. నీవు చనిపోయావు.

మా అమ్మ... ఈ లోకంలో కన్నమాతా కని, పెంచి, కాపాడే అమ్మ, ఆదరణ చూపించే అమ్మ చనిపోయిననాడే ఈ లోకంలో నన్ను ఆదరించేవారు లేక పోయారు కాని నా అందం నన్ను కాపాడింది. నన్ను చూసి మా యజమాని దగ్గరకు తీశాడు, నాకు తోడుగా నిన్ను తీసుకుని వచ్చాడు. నాకు 'బ్యామీ' అని నీకు 'జానీ' అని పేర్లు పెట్టాడు !

నన్ను నీవు ఎంత ఆదరించేవాడివి ? నన్ను ఆదరించే నీవు కూడా చనిపోయావు, నా కెందుకీ ఈ వింత నా ప్రియజానీ!

నేను కూడా నిన్ను కలుసుకోవాలని ఈ నాలుగు రోజుల్నించీ ఎంత ప్రయత్నిస్తున్నా నన్ను వీళ్ళు గొలుసుతో కట్టేశారు. ఇక 5 నిమిషాల్లో నిన్ను కలుసుకుంటాను. జానీ! జానీ!! ఇదుగో గొలుసులు ఊడదీస్తున్నారు. ఈ మోటారు క్రిందపడి పోబోతున్నాను..

పిల్లలమర్రి వెంకట్రామయ్య

పిల్లలకు దయ్యాలంటే భయం

మా వూరిలో ఒక బ్రాహ్మణుడు కలడు. అతని పేరు బుచ్చయ్యశాస్త్రి. ఆయన పొట్టిగా ఉంటాడు. అతని బానను పోలినపొట్ట అతని వింతస్వరూపాన్ని పెచ్చిబెట్టింది. దానికి తోడు కాటుక కేమాత్రము తీసిపోదు ఆకారు నలుపువర్ణము.

అతను కథలు చెప్పమంటె చెవి కోసుకుంటాడనీ, ఎన్నో కథల పుస్తకాలు వ్రాశాడనీ మా స్నేహితులు నాతో చెప్పి నన్నక్కడకు యీడ్చుకొని వెళ్ళారు. ఆ రోజున ఆయన కథను యిలా మొదలుపెట్టారు.

"ఒక దినమున సుబ్బయ్య, అతని శిష్యుడు సుందరయ్య ఊరిబైటికి షికారుగా వెళ్ళారు. వారు మరల తిరిగి వచ్చే టప్పుడు వారికి బ్యాండ్ మేళం వినిపించింది. ఎక్కడరా మేళాలు వినబడుతున్నాయని వారు అనుకుని అవి వచ్చేవేపు నడువ సాగారు 'పప్పన్నం వస్తుందేమో' నన్న ఆశతో!

"తుదకు వారొక సౌధము వచ్చిచేరారు ఆ భవనము నవరత్నములచేత అలంకరించబడింది. ఆ రత్నములు విద్యుద్దీప ములచే దేదీప్యమానముగా ప్రకాశిస్తున్నాయి.

"అంతలో ఒకబాలిక గురుశిష్యుల సమీపించి, 'అయ్యా, తమ మెడలోని దేమిబిళ్ళ'? అని ప్రశ్నించింది.

"ఆ పలుకులు విని గురువుగారు 'ఆంజనేయులబిళ్ళ' అని ఠీవిగా సమాధానమిచ్చారు.

"ఈ లోపుగా మరియొక బాలిక ప్రవేశించి 'అక్కా అది తీయించవే' అని గోలచేసింది. ఈ చిత్రమంతా చూస్తూన్న

శిష్యు డనుమానం పడసాగాడు. దయ్యాలకు పాదములు వెనుకకు తిరిగి ఉంటవనుమాట చిన్ననాడు గురువుగారు చెప్పింది స్మృతికి తెచ్చుకొని, 'వారిపాదము లెట్లున్నవీ పరిశీలింతమని ఎంచి' బల్లక్రిందుగా వంగిచూశాడు. తోడనే 'ఇవి దయ్యాలు స్వామీ!' అని గురువుతో చెప్పాడు.

"వెంటనే గురువుగారు ఆంజనేయ దండకమును పఠించారు. దయ్యాలు మాయమయినాయి."

అని కధ పూర్తి చేశారు బుచ్చయ్యశాస్త్రి.

నే నందుకొని :—

"ఇటువంటి కథల మూలాన్నగా, పిల్లలకు దయ్యాలంటే భయం!"

పిల్లలమర్రి పార్థసారధి.

కూలి

బహుశా మీకు ముద్దులతోను ప్రేమ ప్రసంగాలతోను పెళ్ళిళ్ళతోనూ నిండిన కథలంటే ఇష్టమే మోగాని మావంటి వారి కష్టకథలూ దీన చరిత్రలూ, వినడమంటే విసుగుదల కాకపోదు.

ఐనా నాల్గు ముక్కలు వినిపించుకోవడం వల్ల కొంతవరకైనా చల్లార్చుకుంటాం, మా హృదయావేదన. ఈ పాడు లోకంలో, అన్యాయం, ఎన్ని యుగాల్నించి ఉన్నదో. ఈ అన్యాయం ఇల్లా ఉన్నదంటే వినకపోవటం మరీ అన్యా

యింకదూ; పశువుల్లాగా పనులు చేస్తాం పగలల్లా. ఫలితం మాత్రం సున్న.

వరినాటు చల్లేది నాట్లు వేసేది కోతలుకోసేది, నూర్పిళ్ళు చేసేది మేము. మాకళ్ళముందే ఆధాన్యమంతా, ఆధాన్యరాశి నంతా కలిగిన వారు తీసికొంటారు. కష్టమంతా మాది. కలిగిన వారిది సుఖం. బీదలకష్టాన్ని దోచుకుంటారీ ధనికులు. న్యాయం కాదని చెప్పేవాళ్ళేరీ ? పగలనక రాత్రనక పాటుపడుతాం, మేడ మిద్దెలు కడతాం, కాని ఉండటానికి ఇల్లు తినటానికి తిండి, కట్టుకోడానికి గుడ్డా కరువైనాయి. చూచారా న్యాయం.

ఇంతేకాదు న్యాయమైనా అన్యాయమైనా ధనికస్వాములు చెప్పినదే చెలామణీ అవుతుంది ప్రతివిషయంలోనూ. ఈక్రింది సంఘటన నాకళ్ళముందు జరిగినదే.

౧

రామస్వామి మాగూడెం అంతటికీ బుద్ధిమంతుడు. 18 ఏండ్ల ప్రాయంవాడే అయినా, చక్కని కండలు తిగిరిన శరీరం ఉక్కులాంటి నిగనిగలాడే నల్లని శరీరం, గోదావరీ తరంగాల మీద తేలియాడే చల్లని గాలివలెకదిలే గిరజాలజుట్టు, రవి వర్మపటాలల్లో ఉన్న గరుత్మంతుని వంటి వంకర ముక్కు, చిన్ననోరూ, చూడటానికి గ్రీకు శిల్పాలలోని మూర్తీభవించిన పురుష విగ్రహంలా ఉంటాడు చాలతెలివైనవాడు. వాడి ధోరణే వేరు. చదువుకున్నది 3 వ ఫారమే అయినా ఇంగ్లీషు పుస్తకాలలో ముఖ్యమైనవి చాలా మటుకు డిక్షనరీల సహాయంతో చదివేడు. హిందీలోనూ సంస్కృతంలోనూ

మంచి జ్ఞానం కలుగజేసికొన్నాను. వాడు [illegible] మావూరి లైబ్రిరీలో లేదనటం అతిశయోక్తి కాదు! వాడిగుణాలకీ, వాడిశరీరానికీ సౌందర్యానికీ తగినట్లు [illegible] హృదయం. ఎంతకోమలమైంది ? నాగరికులు [illegible] "హంసతూలికా పృదుల" మని వర్ణించుతారు శాబోలు.

వాడితండ్రి సామాన్య కూలీ ! అయితేనేం ? కష్టపడి సంపాదించిన డబ్బు పొగపుగా, వాడుకొని, అతనికి చదువు చెప్పించా . ఒకే ఒక కుమారుడు కావటంచేతా, తల్లి లేని బిడ్డకావటంచేతా [illegible] బహుప్రేమతో ఉండేవాడు

ఈ కూలీ యువకునికి [illegible] లచ్చి. కాటుకకండ్లు, కిలకిలనవ్వులు, దబ్బపండు వంటి [illegible] కలిగి, బొద్దుగా ఉండే శరీరము. నిరాడంబరమైన అలంకరణములు, నల్లగాకుచ్చు నతే, పిరుదులదాక [illegible] తుమ్మెదరెక్కలవంటి చక్కని జుట్టు [illegible] ఒక సారిమీరు ఊహించుకుంటే కనబడే సుందరరూపమే లచ్చి. ఏగౌరవనీయ కుటుంబాల లోనూ, ఏ ధనిక, [illegible] కుటుంబాలలోనూ కనబడని నమ్రత, కళకళలు ఆనిరాడంబరజీవిలో గోచరిస్తాయి ఆమె రోజూపంపుదగ్గర నీరుతీసికొని, బుజాన పెట్టుకొని బిందెతో వీధిఅంతా వెలుగుతో, మాయింటిముందునుగా పోతూంటే, దినమంతా ఫ్యాక్టరీ యజమానులచేత పడ్డపాట్లూ, చివాట్లూ మరిచిపోయి, నిర్మల భావంతో కూర్చుని ఆ నిరాడంబర కూలీ కుటుంబాన్ని మనసార తలచికొని, దీవించేవాణ్ణి. గడ్డాలూ, మీసాలు నెరసిన ముసలివాణ్ణి, జీవితమంతా పర తంత్రంగా, బానిసిగా కూలివాడినిగా గడిపినవాణ్ని, నాకు

అటువంటి కూతురుగాని, కోడలుగాని లేకపోయెనే అని తల్లచుకొనేవాడిని. ఈ హోదాలు, ఈ దర్జాలు, దొంగగార వాలు, ఉద్యోగాలు, డబ్బు, మోటార్లూ కలిగిన అగ్రజాతి వారిలో ఇటువంటి అమూల్యరత్నం, ఉంటుందా అని ఆలోచించేవాడిని. చిలకా గోరువంకల్లాంటి వారిజీవితం, చూడ ముచ్చటగొల్పే వారి సాధుజీవనం, మా గూడెంలో, నిర్వి చారంగా, నిశ్చింతగా, సుఖంగా గడచిపోతున్నది. అతను ఫ్యాక్టరీలో పెద్దమేస్త్రీపని సంపాదించాడు మెల్లగా.

కాని చెరువులో ఉండేచేప ఏం అపకారం చేసిందని జాలరివాడు చంపుతాడు? ఆకాశాన ఎగురుతూ, ఆనందంతో అరిచేపిట్ట ఏం అపకారం చెయ్యకపోయినా వేటకాడు చంపుతా డెందుకూ?

ఒకరి జోలికిపోక, తమసంపాదన, తమవిజ్ఞానము, తమ సంసారము చూచుకొనే, ఈ అభాగ్యకూలీ కుటుంబం, ఈ నిరాడంబరజీవులు ఇల్లా చెల్లాచెదరైనారు. ఎవరికి ఏమి అప కృతిచేశారని? అపకృతి చేయుటానికి కారణం అక్కరలేదు కాబోలు ధనికస్వాములకు?

౨

ఎర్రని మబ్బులు ఆకాశాన అక్కడక్కడ పరుగులెత్తుతు న్నయి. సూర్యుడు అస్తమించాడు! ఊరికీ మా గూడెంకు మధ్యనున్న మామిడితోపులోని చెట్లపూత, ఎర్రనికిరణాలతో కలిసి కెంపురంగువలె మెరుస్తున్నది. మా గూడెం పక్కన అరమైలు దూరంలోఉన్న ఫ్యాక్టరీ గొట్టాలు పొగ గ్రక్కుతూ,

చిన్న చిన్న పొగ తెరలను తయారుచేయుచున్నాయి. గూడెం లో ఉన్నవాళ్ళంతా కూలివాళ్లు కావడంవల్ల, ఎవ్వరూ ఇంకా ఫ్యాక్టరీనుండి రాలేదు. నేనుమాత్రం పెద్దతనంవల్ల ఓపిక లేక ఫ్యాక్టరీకి పోలేదు!

జనసంచారం శూన్యమైన వీధివంక అలా చూస్తూ కిటికీ వద్ద కూర్చున్నాను. ఇంతలో ఎగదువ్విన క్రాఫు, నోట్లో సిగరెట్టు, జపాన్ సిల్కు గుడ్డలు, నీలమేఘచ్ఛాయ మించే శరీరం, మొద్దు పెదిమల పెద్దమూతి గలవాడు పందికొక్కు వలె పరిగిడుచు, సీసాలోకుండా పోతున్నాడు. ఎన్నడు అతన్ని చూడకపోవటం వల్ల, ధనికుల బిడ్డలలె ఉండటం వల్లా "ఎవరా ఇతను" అని అనుమానంతో ఆలోచిస్తున్నాను.

ఇంతలో, "అయ్యో! అయ్యో! అని అరుపువినబడ్డది. అదిరిపడి వీధిలోకి వెళ్ళిచూశాను. వీధి అంతా నిశ్శబ్దంగా ఉన్నది. ఎక్కడా కను చూపుమేరలో మనుష్య సంచారమే లేదు. పంపుదగ్గర మాత్రం,లచ్చి కడు దీనంగా అరుస్తున్నది. "కాటుక కంటి నీరు చనుకట్టుపయింబడ" ఏడుస్తున్నది. "అయ్యా! నేను నీకు చెల్లెలవంటిదాన్ని వద్దు......ఈపని వద్దు......నన్ను వదులు......అయ్యో".

ఎదురుగుండా, నేను చూసిన యువకుడు......యువక రూప రాక్షసుడు..కటిక కిరాతకుడు......కామాంధుడు... ఆ సుగుణమణి చేతిని పట్టుకొని లాగుచున్నాడు నడివీధిలో.

"లచ్చీ! నేను ఎప్పుడూ నీ వద్దకు రాకపోయినా, ఈ వైపుకే రాకపోయినా, అదిగో! మా మామిడితోపులో నుండి ప్రతిరోజూ నిన్ను చూస్తూనేఉన్నాను. నీ కెంత

కావాలో చెప్పు అడిగినంతా ఇచ్చేస్తాను. ఇప్పుడే ఇచ్చేస్తాను” అంటున్నాడు వాడు.

భరించలేకపోయాను ఆమాటలు. ఏం చెయ్యను? పటుత్వం తప్పిన ముసలివాణ్ణి నేను !

“అన్నా ! నేను అటువంటిదాన్ని కాను, నన్ను వదిలేసెయ్యి!” అని వేడుకుంది: “అరే! బద్మాష్, పాదులు ఇవతల కురా ! లేకపోతే నిష్కారణంగా చస్తావు !” అంటూ మా రామం, సింహకిశోరంలాగ దూకుతూ వచ్చాడు. “ఈ భారతజాతి ఇట్లా నీచమానవులవలె, బానిసలవలె పడిఉండటానికి కారణం నీవంటి నీచులు అక్కడక్కడ ఉండటమే కారణం” అన్నాడు రామం. కళ్ళు చింతనిప్పులవలె, ఎర్రగా జ్యోతుల్లాగ ఉన్నాయి. నరాలన్నీ ఉబ్బాయి. ఉద్రేకంతో వళ్ళంతా కంపించి పోతోంది.

“ఈ విధంగా స్త్రీలను హింసపెట్టే బుద్ధి, హింసాస్వభావం పాపిష్టిబుద్ధి, స్త్రీ ఎక్కడ కనబడ్డా, ...సినిమాల్లో ఉత్సవాల్లో... ఈ కామం కళ్ళకెగదట్టి, చేయరానిపనుల్ని చేయిస్తుంది. ముందువెనుకలు, సమయాసమయములు యోచించక, తానేమైపోతున్నదీ గమనించక, నడివీధుల్లోనే ఇలాంటి సాహసాలకు దిగుతారు. నీ కళ్ళముందు నీ భార్యనో నీతోబుట్టువునో ఇతరు లిలాచేస్తే నీమనస్సులో ఎంత బాధపడుతావో ఆలోచించు” అంటూ కలియబడ్డాడు రామం ఆ యువకుని మీద. ఆ యువకుడు నిలువునా నీరై, రాము పాదాలమీద కుప్పలాగు పడ్డాడు.” “రామూ ! నేను పొరపడ్డాను, క్షమించు” అని వేడుకొన్నాడు.“ పశువా !

ఇక ఎప్పుడూ, ఎక్కడా ఇటువంటి పనులు చేయకు. అందరిని ఏ దేవుడు క్షమించుతాడో ఆ దేవుడేనిన్నూ, నీపాపాలనీ క్షమించుగాక" అని రాము ఆ యువకుని పైకి లేవనెత్తేడు.

3

పక్షుల కిలకిలారవములు స్వాగతమిచ్చుచున్నట్లు అన లేత పసుపుపచ్చ లాంటి ఆకులతో ఉన్న మామిడి చిగుళ్లు కిటికీలోంచి నన్ను చూస్తున్నట్లుగా, అరుణకిరణాలతో, సూర్యుడుదయించి, ఒక్కొక్క కిరణంతో నన్ను తట్టి లేపేడు. ఉత్సాహంగా ఉల్లాసంగా, పక్కమీదనుంచి లేచి వాకిట్లోకి వచ్చేను. అరుణ కిరీటధారి పోలీసువాడు ఒకడు ఆ దారిన వెళ్లుతున్నాడు. "చీకటితో నిద్ర లేవగానే ఏమిటీ శకునం" అనినేను గూడ వీధిలోకి వెళ్లేను. ఇంకా గూడెంలోవాళ్ళు ఎవరూ పనిలోకి ఎల్లిపోవడం వల్ల అనకులు, పోలీసువాడి మట్టుమూగేరు పోలీసువాడు, మా అభిమాన రాముం, (రేపల్లెవాడలో గొల్లకృష్ణునివలె, మాకూలి గూడెంక కృష్ణుడు రాముస్వామి.) మా కార్మికరత్నం ఇంటిలోనికి వెళ్ళేడు. 'ఒరే! వెధవా రామిగా! గూడెంలో పెద్ద మొనగాడివైనావుట్రా! మా ఫేక్టరీ ఖామందుగారి అబ్బాయిని దౌర్జన్యంగా కొట్టి కత్తితో పొడవబోయినావుట్రా?" అని లాఠీతో కొట్టి బైటికి లాక్కొని వచ్చేడు.

"ఏమయ్యా! న్యాయం అక్కరలేదా! లంచం తీసికోని, కులంతక్కువవాళ్ళం, బీదవాళ్ళం, అయిన మమ్మల్ని ఈ విధంగా, కొట్టుతూఉండటం నీతియేనా? సంఘమూ

ప్రభుత్వమూ నీవైపు ఉన్నాయికదా అని నీవు ధైర్యంగా, ఒంటరిగా, న్యాయాన్యాయ వివేకం లేకండా, నన్ను కొట్టేవు. నీవే......నన్ను ఒక్క-నెలరోజుల క్రిందట మూడు రూపాయలు మామూలు అడిగేవు, అదిలంచం నేను ఇవ్వనన్నాను. నీకుజ్ఞాపకంలేదూ! నీకే లంచం ఇచ్చినట్లయితే, ఇప్పుడిలా కొట్టి ఉండేవాడివేనా! నేను బలంలేనివాడినికాను. నాకు ఈ గుంపులోని వారంతా ఉండ. నిన్ను నేను తిరిగి కొట్ట గలను. కాని అది శాసనంలో తప్పు. ప్రభుత్వ దృష్టిలో తప్పు ఓ పోలీసయ్యా! నిన్నటి రోజున నా భార్య మానం కాపాడ టానికి అతనిని బెదరించటం నిజమే! కాని అతని వంటిమీద చెయ్యి అయినా వేసి ఎరుగను. జరిగిన సంగతి ఇదీ! తరువాత న్యాయాన్యాయ విచక్షణచేసేవాడు భగవంతుడు" అన్నాడు రామం. పోలీసువాడు అన్నాడు "సరే! అదంతా నాకు తెలీదు, నిన్ను అరెస్టు చెయ్యమని ఆజ్ఞాపించ బడ్డాను పై అధికారులచేత నాడ్యూటీ నేను చెయ్యాలి అంతే."

నేను ఊరుకోలేకపోయాను. నా కళ్ళముందు జరిగింది నేను ఎందుకు బహిరంగముగ చెప్పకూడదు. "ఓ పోలీసయ్యా! ఇది జరిగేటప్పుడు నేను అక్కడే ఉన్నాను. మా రామం నిర్దోషి, అతన్ని వదిలేసెయ్యి. మీ ఇనస్పెక్టరును డబ్బుకు దాసుణ్ని చేసి, ఆఫేక్టరీ ఖామందు ఈ పనిచేయించేడు" అని అన్నాను.

"ఓహో! అట్లాఅయితే నీవుకూడా దీనిలో భాగస్తుడి వన్నమాట. సరే! నీవు కూడా 'రా' అక్కడే ఆ ఇనస్పె క్టరుగారినే ఈ మాట అడుగుదుగాని "అని రామంతో

పాటు, నన్నుగూడ తీసికొని పోయారు! ఆపోలీసు. ఆ పోలీసువాడే,... ఇం[illegible]తసేపూ ఎంత దాక్షిణ్యం గానూ, ఎంత గర్వంగానూ, [illegible], అంతవినయం తోనూ [illegible]ంతభయంతోనూ ఇవన్నీ కర్తృత్వో మాట్లాడుతూ, నా మీదా, రామం మీదా నేరాలు కల్పితాలు చెప్పుతూ మాధ్యమధ్య ఇన్స్పెక్టరు ముఖంకేసి, మామూలు కోసం చేతులు జాపుతూ, ఉండేటూ మా[illegible] కల్పించింది.

కాని పేదవాళ్లలో [illegible] అని ఋము అప్పుడే మా [illegible]!

[illegible]

౨

[illegible] ఉంటేగా, [illegible] ఈ పోలీసువాడి [illegible] సారవుతుంది. ఎన్ని [illegible] ఎన్ని అవమానాలు [illegible] ఎన్ని బూతులు తినాలో. [illegible], 'విచారణ' అన్నారు [illegible]

న్యాయాన్యాయ విచారణ [illegible] ప్రభుత్వవిచారణ సారాంశం ఇదీ!

"రామస్వామి అనే [illegible] స్త్రీ తనయొక్క [illegible] తనకు [illegible] చేయలేదను [illegible] కుమారుణ్ని దాక్షిణ్యంలో కొట్టి, [illegible] నందున సదరు రామస్వామికి 1 సంవత్సరము శిక్ష. గంగు

అను కూలివాడు (నా పేరు) రామస్వామి వైవ్యులంచం తీసికొని అబద్ధసాక్ష్యం చెప్పినట్లు రుజువైనందున 2 నెలలు విడిఖైదు.

అని మాకు శిక్షలు వేశారు. బీదవారికి గల భేదం, న్యాయం ఇవి. [illegible] మీరు అతిశయోక్తులతో వ్రాసిన కథ అనుకున్నారు [illegible] అది న్యాయం [illegible] మాత్రం న్యాయం.

పిల్లలమర్రి వె[illegible]మూర్తి

పిచ్చితలపులు

౧

నను చూసి నవ్వింది
నవ్వులో మెరిసింది
కనుగొనల పొంగేటి
కలత కోరిక లేస్తే
మినుకు మినుకుమంటు
కనికరిస్తాయి
ఆ చిన్ని హృదయాన
నేమున్నదో గాని.

౨

పసిడి మెడవంపులో
పరువులెత్తే తళుకు
తళుకులో మెలుకువై
తలలు త్రిప్పే పాట
పూలవాసన మల్లె
జాలి పెడుతుంది
ఆ చిన్ని గొంతులో
ఏమున్నదో గాని.

౩

బాల్య యౌవన దశలు
బంతులాడే వేళ
తొంగి చూసే మిసిమి
దొరలిపోయే వేళ
మెదిలితే అందాలు
కదలిపోతాయి
ఆ చిన్ని వయసులో
ఏమున్నదో గాని.

౪

ఆపిల్లజడలోన
నే పూలౌ ముడుచుకొని
ఘుమఘుమ వాసనల
కులుకుతూవచ్చి
ననుజూచి తలవంచి
నవ్వుకుంటుంది
ఆచిన్న సిగ్గులో
నేనుండి పోని.

౫

పూలసన్నని వలపు
వాలకమ్మని తలపు
పాట తియ్యని పిలుపు
పలకరించే సరికి
పేదగుండెల్లోన
పెనుగు పెనుతుంది
బదులులోన
బెంగ పుడుతుంది.

మున్నంగి కేశవరావుగారు

కూలీలం మేం కూలీలం

౧

పెట్టుబడిదార్ల
అట్టహాసానికి
ధనికస్వాముల
దౌర్జన్యానికి
సంఘం సేవకి
అణగిపోయాం
కూలీలం మేం
కూలీలం

౨

జమీనుదారుల
జులుంకి
భూస్వాముల
...కి
...లకి
...
కూలీలం మేం
కూలీలం.

...లాల్ కుమార్.

యన్. ఆర్. కృష్ణమూర్తిగారు

ఆయుర్వేద వైద్యులు,

తెనాలి.

వీరు మలేరియా, కలరా, అతిసారము, నంజు, ప్రమేహ వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయుటలో నిపుణులు.

వీరి మీనాక్షి ఆయుర్వేద వైద్యశాలయందు, వీరి తండ్రిగారి అనుభూత (పేటెంటు) యోగములను తయారు చేసి, ప్రజాసామాన్యమునకు అందచేయుచున్నారు.

వివరములకు:—

మీనాక్షి ఆయుర్వేద వైద్యశాల,
తెనాలి.

14357